క్లుప్తంగా

ఎన్‌సీసీ కెడెట్ల ర్యాలీ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఎన్‌సీసీ 32(టి) బెటాలియన్ వార్షిక శిక్షణ శిబిరం 3ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం పర్యావరణ పరిరక్షణ గురించి పట్టణంలో కెడెట్లు ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ చౌక్ వరకు ర్యాలీ కొనసాగగా, తిరిగి మళ్లీ స్టేడియంకు చేరుకుంది. పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని నినాదాలు చేశారు.

10న సర్వమత ప్రార్థనలు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ నూతన కార్యాలయ భవనంలో ఈనెల 10న సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అధికారికంగా భవన ప్రారంభ తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

తాంసి: ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాంసి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి గురువారం దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాయకులకు దరఖాస్తు సమర్పించాడు. 30 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పని చేయడంతో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

ఉట్నూర్‌రూరల్: మండలంలోని సాకెరాతో పాటు పలు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే రేఖా నాయక్ పర్యటించారు. సాకేరా గ్రామంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని పీఆర్ డీఈ రమేశ్‌కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. మండల కేంద్రంలోని జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అజీమొద్దీన్, సత్తన్న, భూమన్న, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

ఇంద్రవెల్లి: ప్రతిమనిషి దేశభక్తి కలిగి ఉండాలని జెడ్పీటీసీ ఆర్క పుష్పలత అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరీ మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఏమాయికుంటలో మట్టి సేకరించారు. ప్రతిఒక్కరూ దేశభక్తి అలవాటు చేసుకోవడం వలన భక్తిభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో సురేశ్ మహరాజ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, దీలిప్ మోరే, మస్కే రాజువర్ధాన్, ముండే రాజేశ్వర్ పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌టౌన్: వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల హనుమాన్ ఆలయంలో శ్రీ షిర్డిసాయి సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆదిలాబాద్‌లో వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. 45 రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్లు ప్రకాశ్, బండారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



పార్టీలో చేరిన యువకులతో నాయకులు

ఆదిలాబాద్: బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం ఆదినాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం బేల మండలం సదల్పూర్, పాటగూడా గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈసందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలు, అన్యాయాలు రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అడ గ్రామ సర్పంచ్ పాయల్ శరత్, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ: ఉట్టికొడుతున్న చిన్ని కృష్ణుడు



ఆదిలాబాద్: ఉట్టి కొడుతున్న చిన్నారులు



ఆదిలాబాద్: కృష్ణాష్టమి వేడుకలకు హాజరైన మహిళలు

ముకుందా.. ముకుందా

జిల్లా వ్యాప్తంగా గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులను కృష్ణుడి, గోపికలుగా అలంకరించారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే జోగు రామన్న హాజరై, సతీమణి రమాదేవితో కలిసి పగిడి ఆడారు. అనంతరం చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో ర్యాలీ నిర్వహించారు. – సాక్షి, నెట్‌వర్క్



గుడిహత్నూర్: శివాలయం వద్ద..



ఇచ్చోడ: నృత్యం చేస్తున్న గోపికలు



నేరడిగొండ: హనుమాన్ ఆలయం వద్ద వేడుకలు



బోథ్: ఉట్టి కొడుతున్న చిన్నారులు



తలమడుగు: రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు



తాంసి: చిన్నారుల వేషధారణ



బోథ్: వేషధారణలో చిన్నారులు



ఉట్నూర్‌రూరల్: ఉట్టి కొడుతున్న యువకులు



బేల: కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి



జైనథ్: చిన్నారులను ఊరేగిస్తున్న గ్రామస్తులు

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి హుస్సేన్

ఉట్నూర్‌రూరల్: ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దుర్గారాణి కోరారు. కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, రాజీపడదగిన కేసులు, బ్యాంకు కేసులను మూసి వేయాలన్నారు. అలాగే లోక్ అదాలత్ కేసులకు అప్పీలు ఉండబోదన్నారు. ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బోథ్: బోథ్ జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఈనెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి హుస్సేన్ ప్రకటనలో కోరారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకోవాలన్నారు. సంవత్సరాల నుంచి పరిష్కారం కాని కేసులను కూడా ఒక్కరోజులోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల గ్రామానికి చెందిన పీజీహెచ్ఎం గొడం చందన్, సుదర్శన్, గంగారాం, అనిత ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ పెందూర్ ఈశ్వర్, ఉప సర్పంచ్ సుజాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బోథ్: ఇటీవల సొనాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నిర్మల్‌లో చికిత్స పొందుతున్న రాజేందర్‌ను యువశక్తి యువజన సంఘం సభ్యులు గురువారం పరామర్శించారు. రూ.13,500లు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షుడు సుగునాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు

గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తా

ఇంద్రవెల్లి: గిరిజన గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని భీంనగర్‌లో పర్యటించి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కేంద్రే శ్యామ్, కేంద్రే సురేశ్‌లను పరామర్శించారు. అనంతరం గౌరపూర్ గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు యువకులు పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. హర్కపూర్, భీంజీతండా, గిన్నెర తండాలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, సర్పంచ్‌లు జాదవ్ లక్కన్, రాథోడ్ సేవంతబాయి, మీర్జా జిలానిబేగ్, ఆడే విజయ, టహరే గణేష్, సుఫీయన్, కనక తుకారం, మసుద్, కోరెంగా సుంకట్‌రావ్, జాదవ్ ప్రకాష్, కనక హనుమంత్‌రావ్, ఆరెల్లి రాందాస్, రోహిదాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జాన్సన్‌నాయక్

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



నివాళులర్పిస్తున్న బలరాం జాదవ్, నాయకులు

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గురువారం నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సదాశివ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర

నేరడిగొండ: మండలంలోని వడూర్‌లో గోకులాష్టమి సందర్భంగా గురువారం వేణుగోపాలస్వామిని పల్లకి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం రామకృష్ణ, పూజారి బ్రహ్మయ్య, గ్రామస్తులు గాదె శంకర్, చిన్నబాపు, రాములు, అశోక్, భోజన్న పాల్గొన్నారు.

‘పేదల పక్షాన కాంగ్రెస్ పోరాటం’

బేల: పేదల పక్షాన కాంగ్రెస్ పోరాడుతుందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం భారత్ జోడోయాత్ర మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్ర దేశ చరిత్రలోనే ఒక సంచలనమన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న దోపిడీని అంతం చేద్దామని, చిత్తుగా ఓడించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, రాజ్‌మహ్మద్, గిమ్మ సంతోష్, వాంఖడే వామన్, గావుండే ఘణేశ్యాం, బొక్రే శంకర్, మడావి చంద్రకాంత్, అవినాష్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

సేవలను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే కుట్ర

కైలాస్‌నగర్: తన ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే జోగు రామన్న కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని మహాలక్ష్మివాడలో గురువారం రాత్రి కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన సతీమణి సాయి మౌనరెడ్డితో కలిసి మహిళలకు ప్రెషర్ కుక్కర్లు పంపిణీ చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

బోథ్: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పీసీసీ సభ్యులు వన్నెల అశోక్ అన్నారు. జోడోయాత్ర వందల సందర్భంగా బోథ్‌లో మాట్లాడారు. అంబేద్కర్, కుమురం భీం,శివాజీ, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఏకతాటిపై వచ్చి పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్ల రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్, షేక్ నాజర్ అహ్మద్, పసుల చంటి, మల్లెపూల సత్యనారాయణ, వినయ్‌రెడ్డి, నల్ల శ్రీకాంత్‌రెడ్డి, అనిల్, అబ్దుల్ ఆసిఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వన్నెల అశోక్

ముగిసిన తీజ్ ఉత్సవాలు



ఇంద్రవెల్లి: హర్కపూర్‌లో నృత్యం చేస్తున్న యువతులు

- తండాల్లో సందడి వాతావరణం
- ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు
- వాగులో నిమజ్జనం

ఉట్నూర్‌రూరల్: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు తీజ్ ఉత్సవాలను గత తొమ్మిది రోజులుగా జరుపుకుంటున్నారు. గురువారం ముగింపు సందర్భంగా గోధుమ విత్తిన బుట్టలను ఒకే చోటపెట్టి ఉదయం, సాయంత్రం సంస్కృతిక నృత్యం చేస్తూ.. పూజలు చేశారు. మండల కేంద్రంతో పాటు పులిమడుగు, ఎక్స్‌రోడ్డు, లింగోజీతండా, హస్నాపూర్ గ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వాగుల్లో, చెరువుల్లో తీజ్‌ను నిమజ్జనం చేశారు. సేవదాస్‌నగర్, పాత ఉట్నూర్‌లో జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు హర్కపూర్, లాల్‌టేకిడి, గిన్నేర, మచ్చపూర్ గ్రామాల్లో గురువారం తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యువతులు వెదురు బొంగుతో తయారు చేసిన బుట్టలో గోదుమ నారు పోసి గ్రామనాయక్ ఇంట్లో ఉంచి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నీరు పోసి పూజలు చేశారు. గురువారం శ్రీ కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని మహిళలు, యువతులు సంప్రదాయ నృత్యం చేస్తూ.. తీజ్‌లను నిమ్మజ్జనం చేసి ఉత్సవాలను ముగించారు. ఆయా గ్రామాల పెద్దలు చౌహన్ ఉమాజీనాయక్, కారోబారి జాదవ్ దుదిరాం నాయక్, ఆడే ప్రేమ్‌సింగ్ మహరాజ్, రాథోడ్ గంగారాం నాయక్, రాథోడ్ సంతోష్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ సంజీవ్‌నాయక్ పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: శ్యాంనాయక్‌తండాలో..

బోథ్: మండల వ్యాప్తంగా తీజ్ పండుగ కొనసాగుతోంది. బంజారా సాంప్రదాయం ప్రకారం పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఆయా గ్రామాల్లో యువతులు ప్రత్యేక పూజలు చేశారు. లంబాడితండాలో గురువారం తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ఆదిలాబాద్‌టౌన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఏఎన్ఎం తులసీ అన్నారు. పోషణ మాసం సందర్భంగా గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల్లోపు పిల్లలకు తల్లిపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాధ పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి’

బోథ్: బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని సాకెర, ఘన్‌పూర్, దేవుల్ నాయక్‌తండా, గుట్టపక్క తండాలో పర్యటించారు. అనంతరం తీజ్ ఉత్సవాల్లో పాల్గొని, ఇటీవల ప్రమాదానికి గురైన రాజేందర్ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, తిరుమల్ గౌడ్, మీరాబాయి, శకుంతల, సరిత గులాబ్, సదానందం, చంద్రమోహన్, సక్కారాం, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

నేరడిగొండ: అనవాయితీగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని దర్బతండాలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజిల్, ఉప సర్పంచ్ హరీష్, జాదవ్ రమేశ్, బలిరాం, తులసిరాం, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఉత్తం, జగన్‌మోహన్ పాల్గొన్నారు.



తీజ్ ఉత్సవంలో పాల్గొన్న అనిల్‌జాదవ్

గిరిజనుల అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది

ఇచ్చోడ: ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఇచ్చోడ తండాలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలు, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలిచ్చి, వారికి రైతుబంధు వర్తింప చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, ఉపసర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, ముఖరా(బి) ఎంపీటీసీ గాడ్గే సుభాష్, నవేగావ్ సర్పంచ్ పాండురంగ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సాయిబాబా పల్లకి ఊరేగింపు

తాంసి: మండలంలోని జామిడి గ్రామంలో గురువారం సాయిబాబా దీక్షపరులు భక్తిశ్రద్ధలతో పల్లకి ఊరేగించారు. అందంగా పూలతో అలంకరించిన పల్లకిలో సాయిబాబా చిత్రపటాన్ని ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికి, పూజలు చేశారు. గ్రామంలో సాయిబాబా నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో సర్పంచ్ సరితా రెడ్డి, సాయిబాబా దీక్షపరులు కేశవ్ రెడ్డి, అభిలాష్, హరీష్, రాంరెడ్డి, నిఖిల్, దత్తు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



పల్లకి ఊరేగిస్తున్న గ్రామస్తులు